క్లుప్తంగా

'పోలీసులతో అరెస్టు చేయించారు'



'సాక్షి' కథనం చూపిస్తున్న తేజస్విని

గోదావరిఖని: అధికారంలో ఉన్నప్పుడు తమ పార్టీ ప్రజాప్రతినిధులను పోలీసులతో అరెస్ట్ చేయించింది నిజం కాదా అని ఆ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రశ్నించారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గానికి బీఆర్‌ఎస్ ఎన్ని నిధులు తీసుకొచ్చిందో, తామెన్ని నిధులు మంజూరు చేయించామో చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. నాయకులు మోహిద్ సన్నీ, పెద్దెల్లి ప్రకాశ్, సింహాచలం, ఓదెలు, మండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఆడెపు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా తండ్రి సదానందం రోడ్డు పక్కన నిద్రిస్తున్న వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. తుమ్మ రాజ్‌కుమార్, మేడి శ్రీనివాస్‌గౌడ్, తుమ్మ శ్రీకాంత్, వెంగళ శ్రీనివాస్ నేత, ఎనగంటి నరేశ్ తదితరులున్నారు.

జనగామలో వైద్యశిబిరం

గోదావరిఖని: జనగామ గ్రామంలో సోమవారం మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నవారికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. గుండబోయిన భూమయ్య, గుండబోయిన వెంకటి, అర్కుటి శంకర్, ఎర్ర మల్లన్న, ఆరుకుటి రాజయ్య, పైడిద రాజు, గుండెబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ

సుల్తానాబాద్: పట్టణంలోని ట్యాంక్ రోడ్డులో ఎస్ఎస్1 ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు తెగిపడడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం తెల్లవారుజామున పెంట రేణుక ఇంటి ఎదుట ముగ్గు వేసే క్రమంలో సంభవించడంతో పెను ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె చీర కొంచెం కాలిపోయిందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అధికారులను కోరారు.

కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ

కమాన్‌పూర్: మండల కేంద్రంలో సోమవారం ఇద్దరు కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ మండలంలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పదవిలో ఉన్న ఓ నాయకుడు, బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఓ నాయకుడి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఇద్దరు నాయకుల మధ్య మాటామాట పెరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా కొనసాగుతుండగా.. పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమమైనా, ప్రెస్‌మీట్‌లైనా రెండు వర్గాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నాయి. సోమవారం ఒక వర్గం పార్టీ కార్యాలయంలో, మరో వర్గం స్థానిక బస్టాండ్ వద్ద ప్రెస్‌మీట్లు నిర్వహించాయి. ఈ ప్రెస్‌మీట్లకు ముందుగానే ఇద్దరు నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకొని ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం ఇరువర్గాల నాయకులతోపాటు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

బైండోవర్ ఉల్లంఘనకు జరిమానా

పెద్దపల్లిరూరల్: బొంపల్లి గ్రామానికి చెందిన బోదాసు కనకలక్ష్మి బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి పూచీకత్తు మొత్తం రూ.లక్ష జరిమానాగా చెల్లించింది. ఈ ఏడాది మే నెలలో సారా అమ్ముతూ పట్టుబడగా.. తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి రూ.లక్ష పూచీకత్తుపై విడుదల చేశారు. మళ్లీ అక్టోబర్ 21న సారా అమ్ముతూ పట్టుబడిందని ఎక్సైజ్ సీఐ నరేందర్, ఎస్సై సరిత తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన కనకలక్ష్మి రూ.లక్ష జరిమానా చెల్లించిందని పేర్కొన్నారు.

పరామర్శ

ధర్మారం: చామనపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగధర గంగయ్య అనారోగ్యంతో మరణించగా.. ఆయన కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ముత్యాల బలరాంరెడ్డి, పుస్కూరి జితేందర్‌రావు, మిట్ట తిరుపతి, రాసూరి శ్రీధర్, ఆవుల శ్రీనివాస్, దేవి నళినికాంత్, దేవి వంశీ తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే..

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని బాపూజీనగర్, నాగారం, పేరపల్లి గ్రామాలకు చెందిన పలు బాధిత కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మిమల్లు, పోలుదాసరి సాయికుమార్, పెండ్లి నారాయణ, తోట రాజ్‌కుమార్ ఉన్నారు.

ఇంటర్ విద్య.. ఉచిత శిక్షణ

- వివిధ పోటీ పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు
- ప్రభుత్వ కళాశాలలు, గురుకుల విద్యార్థులకు ఉచితం

జిల్లా సమాచారం

ప్రభుత్వ జూనియర్ కాలేజీలు	14
మోడల్ స్కూళ్లు	07
కేజీబీవీలు	05
బీసీ గురుకులాలు	06
ఎస్సీ, ఎస్టీ, గురుకులాలు	11
మైనారిటీ కళాశాలలు	03
మొత్తం ఇంటర్ విద్యార్థులు	6,925


సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

సుల్తానాబాద్: సర్కార్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులు ఇంజినీరింగ్, వైద్య విద్య కోర్సుల్లో సీట్లు సాధించేలా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లి శిక్షణ తీసుకునే స్థోమతలేని చాలామంది పేద పిల్లలు డిగ్రీ వరకే చదివి ఆ తర్వాత చదువు ఆపేస్తున్నారని గుర్తించారు. ఇలాంటి వారిని గుర్తించి వృత్తి విద్య, ఇంజినీరింగ్, వైద్యవిద్యలో రాణించేలా తర్ఫీదు ఇస్తున్నారు. తద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన ఓసీలు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ బాలికలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నీట్, జేఈఈలో, ఇంజినీరింగ్ తదితర ప్రవేశ పరీక్షలకు హాజరయ్యేలా శిక్షణ ఇవ్వాలని సర్కార్ ఇటీవల నిర్ణయించిన విషయం విదితమే.

పేద విద్యార్థులకు వరం..

ప్రభుత్వ కళాశాలలు, గురుకులాల హాస్టళ్లో ఉంటూ చదువుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటనిస్తోంది. నీట్, జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు రాక ప్రత్యామ్నాయంగా డిగ్రీ కోర్సులు ఎంచుకుంటున్నారు. తాజా నిర్ణయంతో పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాక షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్ శిక్షణ ఇస్తున్నారు.

ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు మేలు

ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ పూర్తిచేసిన విద్యార్థులకు సర్కార్ నిర్ణయంతో ఎంతో మేలు కలుగుతోంది. వృత్తి విద్యతోపాటు ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఫార్మా రంగాల్లో రాణించేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి.

నిర్ణయం మంచిదే..


మాలాంటి పేదల కోసం ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించడం మంచిదే. ఎంసెట్, నీట్ శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుంది.

– అక్షయ, ఎంపీసీ, సుల్తానాబాద్

ప్రత్యేక తరగతులు


నీట్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్‌లో పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది నుంచే ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

– కల్పన, జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


రాంపల్లిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవాలని, ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500 క్వింటాలుకు బోనస్‌గా ఇస్తోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. రాంపల్లి గ్రామంలో సోమవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రావు, తిరుపతిరావు తదితరులున్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సొసైటీ అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేశ్, మార్క రాజు, సదానందం, రాజేశం, తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం: రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించి మద్దతు ధరలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, సహకార సంఘం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి కోరారు. నందిమేడారంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, సహకార సంఘం వైస్ చైర్మన్ సామంతుల రాయమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగామ తిరుపతి, బద్దం గంగారెడ్డి, గందం మహేందర్, మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి, కట్ట స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి నాయకులు పాలకుర్తి రాజేశంగౌడ్, కట్ట రమేశ్, కమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: పన్నూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కమాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు ప్రారంభించారు. తోట చంద్రయ్య, చిందం మహేశ్, గంట వెంకటరమణారెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, ఉడత శంకర్, అరెల్లి కొమురయ్య, కాటం సత్యం తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేయాలి

కమాన్‌పూర్: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై హత్య కుట్రను సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్, కొండ వెంకటేశ్, ఆకుల గట్టయ్య, గుర్రం లక్ష్మిమల్లు, పోలుదాసరి సాయికుమార్ తదితరులున్నారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబు దిష్టిబొమ్మను దహనం చేశారు.

రామగిరి: బీఆర్‌ఎస్ మంథని ఇన్‌చార్జి పుట్ట మధు హత్యకు కుట్ర పన్నిన మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబుపై సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్ తెలిపారు.

విమర్శలు మానుకోవాలి

కమాన్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుంటే.. బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌పై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం, అంబేడ్కర్ చౌరస్తా వద్ద సోమవారం వేరువేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైనాల రాజు, ఇనగంటి భాస్కర్‌రావు, కోలేటి మారుతి, అన్వర్, మల్యాల తిరుపతి, రంగు సత్యనారాయణ, బాద్రపు శంకర్, అశోక్, పిల్లి శేఖర్ పాల్గొన్నారు.

పుట్ట మధు దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బీజేపీ నాయకుడు చల్ల నారాయణరెడ్డికి వ్యతిరేకంగా పుట్ట మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దహనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ ప్రసాద్‌రావుకు కాలనీ నాయకులు ఫిర్యాదు చేశారు. మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేశ్, శంకర్‌నాయక్, చాట్ల సదానందం తదితరులున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ సంస్థ భూనిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి కల్పించేవరకు ఈనెల 29న జరగనున్న కొత్త ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలని సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రహీం వినతిపత్రం అందించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అందించారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం

సుల్తానాబాద్‌రూరల్: నీరుకుల్ల గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి క్యాదాసి హర్షితకు బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేలు మాజీ సర్పంచ్ విజేందర్ చేతుల మీదుగా అందించారు. హర్షిత ఎంబీబీఎస్ పూర్తి చేసేవరకు సంవత్సరానికి రూ.10వేల చొప్పున అందిస్తామని వ్యవస్థాపకుడు రాజయ్య తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోదావరిఖనిటౌన్: రాంమందిర్ ఏరియా సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని ఏఈ జమీల్ పాష సోమవారం తెలిపారు. విద్యుత్ మరమ్మతు కారణంగా లక్ష్మీనగర్, శివాజీనగర్, కళ్యాణ్‌నగర్ తదితర సంబంధిత ఏరియాల్లో ఉండదన్నారు.

సమస్యలుంటే తెలపండి

మంథని: మంథని మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, ఇతరత్రా ఏమైనా సమస్యలుంటే టోల్‌ఫ్రీ నంబర్ 8500766261 వాట్సాప్ ద్వారా తెలియజేస్తే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.

బిల్లులు చెల్లించండి

కమాన్‌పూర్: గ్రామ అభివృద్ధికి చేసిన పనులకు బిల్లులు రాక అప్పులపాలయ్యామని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మంచినీటి పైపులైను పునరుద్ధరించాలి

ఓదెల: ఓదెల గ్రామానికి మానేరు నుంచి మంచినీటి పైపులైనును పునరుద్ధరించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాత రాకేశ్ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.


పెద్దపల్లిరూరల్: అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వీలైనంత త్వరగా ముళ్లపొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

నిర్దేశిత మస్టర్లు పూర్తి చేయండి


మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: మూడేళ్లలో నిర్దేశిత మస్టర్లు పూర్తి చేయకుంటే ఉద్యోగానికే ముప్పు ఏర్పడుతుందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక ఆర్సీవోఏ క్లబ్‌లో సోమవారం గైర్హాజర్ కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జీడీకే–1, 2, 2ఏ, 11గనులు, జీడీకే–5 ఓసీపీలో గైర్హాజర్ అయిన 228మందికి 101మంది హాజరయ్యారు. జీఎం మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. సేవా అధ్యక్షురాలు అనిత, ఎస్ఓటూ జీఎం గోపాల్‌సింగ్, బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీఎంవోఏఐ ప్రతినిధి దామోదర్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, రవీందర్‌రెడ్డి, సైక్రియాటిస్ట్ ప్రవంతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, లేడీస్ క్లబ్ సభ్యులు భీనాసింగ్, శిరీష పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

గోదావరిఖని: స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయమని ఆర్జీ–1 ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్ అన్నారు. ఆర్సీవోఏ క్లబ్ సమీపంలోని బెడెన్‌పావెల్ పార్క్‌లో మూడు రోజుల కలర్ పార్టీ శిక్షణ శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. అధికారులు బంగారు సారంగపాణి, దుర్గాప్రసాద్, నాయకుడు రంగు శ్రీనివాస్, స్కౌట్స్, గైడ్స్, ప్రతినిధులు భాస్కర్, శక్తికుమార్, దేవేందర్, స్వర్ణలత, కుమార్, బుచ్చయ్య, రాజయ్య, కుమార్, కుమారస్వామి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

పెద్దపల్లిరూరల్: దేవునిపల్లిలోని శ్రీలక్ష్మినర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 20న స్వామివారి రథోత్సవం ఉంటుందని ఆలయ ఈవో శంకరయ్య, ప్రధాన అర్చకులు లక్ష్మినర్సింహాచార్యులు, శ్రీకాంతచార్యులు తెలిపారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని ఆలయ పునర్నిర్మాణ దాత నల్ల మనోహర్‌రెడ్డి, ఆల్లంకొండ అనంతరెడ్డి నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనిల్, శ్రీనివాస్, కొప్పుల మహేశ్, వజ్రారెడ్డి, వెంకటరమణ, సత్యం తదితరులున్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

కాల్వశ్రీరాంపూర్: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర సర్కార్ రూ.3వేల కోట్లు కేటాయించాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి రమేశ్ డిమాండ్ చేశాడు. నవంబర్ 21న నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వాల్ పోస్టర్‌ను సోమవారం కాల్వశ్రీరాంపూర్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. మత్స్య కార్మిక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్లు కలవేన రమేశ్, రేకుల రఘు, కందుల శ్రీనివాస్, బండి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చొద్దు

ఓదెల: వరికొయ్యలను కాల్చితే అనర్థం జరుగుతుందని పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్ సూచించారు. సోమవారం కొలనూర్, ఓదెల గ్రామాల్లో వరి పంట కోసిన క్షేత్రాలను పరిశీలించారు. కొయ్యలను కాల్చితే భూమిలో ఉండే మిత్ర పురుగులు, సూక్ష్మజీవులు నశిస్తున్నాయన్నారు.

26న దేశవ్యాప్త నిరసన

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను నిరసిస్తూ ఈనెల 26న తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌కు సహకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. సోమవారం పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కడారి సునిల్, బూడిద గణేశ్, తోకల రమేశ్, అశోక్, భీమన్న, సీపెల్లి రవీందర్ తదితరులున్నారు.

లూయిస్‌కు నివాళి

పాలకుర్తి: ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె జయంతిని సోమవారం మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసాలతక్కళ్లపల్లి సమ్మక్క–సారలమ్మ గద్దెల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైద్య నరేశ్, మాదాసు భూమయ్య, ఓడ్నాల కిషన్, సంగెం ప్రకాశ్, రాంకుమార్ పాల్గొన్నారు.

- **'మహా' ఎన్నికల్లో మనోళ్ల ప్రచారం**



పెద్దపల్లిరూరల్: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రలోని రాజురాలో సోమవారం జరిగిన ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నట్లు పీసీసీ కార్యదర్శి రమేశ్‌గౌడ్ తదితరులు తెలిపారు.

- **నిత్యాన్నదానం ప్రారంభం**

సుల్తానాబాద్: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ సోమవారం నిత్యాన్నదానం ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్, లయ కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆరెపల్లి రత్నం, టీకే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

- **ఓదెలలో 66 శాతం సర్వే**

ఓదెల: మండలవ్యాప్తంగా 66 శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని మండలం ప్రత్యేకాధికారి సంధ్యారాణి తెలిపారు. ఓదెలలో చేపట్టిన సర్వేను సోమవారం ఆమె తనిఖీ చేశారు.

- **మంథనిలో..**

మంథని: ఇంటింటి సమగ్ర సర్వే మండలంలో 80 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో పూర్ణచందర్‌రావు తెలిపారు. సోమవారం గాజులపల్లి, గుమునూరు, లక్కేపూర్ గ్రామాలను పరిశీలించారు.

- **జూలపల్లిలో..**

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో చేపట్టిన కుల, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సమగ్ర సర్వే కొలిక్కి వస్తోంది. పది రోజులుగా నిర్వహిస్తున్న సర్వేలో 10,374 కుటుంబాలను గుర్తించారు. 79 మంది ఎన్యుమరేటర్లు, ఏడుగురు సూపర్‌వైజర్లతో సర్వే చేపట్టగా.. సోమవారానికి 8,802 కుటుంబాల సర్వే పూర్తి చేశారు. 88 శాతం పూర్తయినట్లు, మరో వారం రోజుల్లో పూర్తి చేసి కంప్యూటరీకరణ చేయనున్నట్లు ఎంపీవో అనిల్‌రెడ్డి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

- **ముత్తారం మండలంలో..**

రామగిరి: ముత్తారం మండలంలో సర్వే 94 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 14 పంచాయతీల్లో 7,875 కుటుంబాలను గుర్తించామన్నారు. 7,379 కుటుంబాల సర్వే పూర్తయిందని అన్నారు.

- **తప్పులు దొర్లకుండా..**

సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని రామగిరి ఎంపీడీవో శైలజరాణి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్వే సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంపీవో ఉమేశ్, ఏవో శ్రీకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనిత, శారద, డీటీ మానస తదితరులు పాల్గొన్నారు.

- **జానపద గేయాల పోటీలు**

పెద్దపల్లిరూరల్: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా గ్రంథాలయంలో సోమవారం దేశభక్తి, జానపద గేయాల పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి కార్యదర్శి కరుణకుమారి, సీఆర్పీ బాలసాని వెంకటేశం, సిబ్బంది గఫార్, యూనిస్ ఖాద్రీ, స్వరూప, శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

- **1న మాలల సింహగర్జన**

సుల్తానాబాద్: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా కో చైర్మన్ నల్లల కనకరాజు కోరారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో సోమవారం ప్రచార పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. నాయకులు బొల్లం లక్ష్మణ్, కోదాటి రాజకొమురయ్య, మద్దేల శ్రీనివాస్, రమేశ్, మహేందర్ పాల్గొన్నారు.

జూలపల్లి: మాలలను అన్ని రంగాల్లో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్న విధానాలను ఎండగట్టేందుకు వచ్చేనెల 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మండల ఉపాధ్యక్షుడు, మాల మహనాడు నాయకుడు మొగురం రమేశ్ కోరారు. మండల కేంద్రంలోని మాల కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన మాల మహనాడు సభ్యుల సమావేశంలో పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. జ్యోతిబసు, ఆమురాజి శంకర్, గంట శ్రీనివాస్, లక్ష్మి, మేడె అంజయ్య, తాళ్ల వెంకటేశ్, కాడె శంకర్, యాదగిరి తదితరులున్నారు.

- **సీనియర్ సిటిజన్లకు అవగాహన**

గోదావరిఖనిటౌన్: ఉచిత లైఫ్ సర్టిఫికెట్లు, బ్యాంకు ఆన్‌లైన్ మోసాలపై స్థానిక ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగులు సోమవారం సీనియర్ సిటిజన్లకు అవగాహన కల్పించారు. స్థానిక గాంధీనగర్‌లోని సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతినిధులు పీటీ స్వామి, గంట సత్తయ్య, నాగరాజు, కె.సత్యనారాయణరెడ్డి, వి.వెంకటేశ్వరరావు, బి.భోజరాజు, మోహన్‌రావు, కోట కనకయ్య పాల్గొన్నారు.

- **ఏరియర్స్ ఎప్పుడిస్తారు?**

జ్యోతినగర్: తమకు 15 రోజుల్లో ఒప్పందం మేరకు ఏరియర్స్ చెల్లిస్తామని ఈనెల 2న కార్మిక సంఘాల నాయకులు తెలిపారని కాంట్రాక్టు కార్మికులు అన్నారు. కానీ ఇప్పటివరకు పైసా చెల్లించలేదని, ఏరియర్స్ ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.

- **28 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత**

మంథని: సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీ వద్ద అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఇందులో 28 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శివ్వారానికి చెందిన గెల్ల కుమార్, మల్లయ్యతోపాటు మంథనికి చెందిన సందీప్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సై రాజేశ్, సిబ్బంది ఉన్నారు.

- **చర్యలు తీసుకోవాలి**

మంథని: మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఓ మద్యం దుకాణం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డికి సోమవారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతికుమార్ ఫిర్యాదు చేశారు.

- **పోగొట్టుకున్న నగ అందజేత**



రామగుండం: ధర్మారం మండలం ఎర్రగుంటపల్లె నుంచి గోదావరిఖని వస్తున్న బస్సులో ఆడెపు రాజేశ్వరి బంగారు నగ పోగొట్టుకుంది. బస్సులో తనకు దొరికిన ఆ నగను అంతర్గాం మండలం పొట్యాలకు చెందిన మాజీ సర్పంచ్ వేల్పుల సాంబయ్య కుటుంబ సభ్యులు సోమవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.